# తెలంగాణ ఆర్థికాభివృద్ధిలో
# వేగంగా అడుగులు

❑ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రసంగం



**హైదరాబాద్, సెప్టెంబర్ 10, నవభూమి ప్రతినిధి-** పదహారవ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, డా. అరవింద్ పనగారియా జీ, కమిషన్ విశిష్ట సభ్యులు-అజయ్ నారాయణ్ ఝా, శ్రీమతి. అన్నీ జార్జ్ మాథ్యూ, డాక్టర్ మనోజ్ పాండా డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్-తెలంగాణ ప్రభుత్వం ప్రజల తరపున నేను మీకు హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నాను. డాక్టర్ పనగరియా, మీ విశిష్ట విద్యా జీవితం నీతి ఆయోగ్ మొదటి వైస్-చైర్మెన్‌గా మీ నాయకత్వం భారతదేశ పని విధానము రూపొందించడంలో గొప్పగా దోహదం డింది. మీ పదవీకాలం సహకార సమాఖ్య వాదాన్ని పెంపొందించింది జాతీయ విధానంలో రాష్ట్రాలకు బలమైన స్వరాన్ని అందించింది. అజయ్ నారాయణ్ ఝా మూడు వరుస ఫైనాన్స్ కమిషన్లతో లోతైన అనుభవం ఆర్థిక పరిపాలనలో అతని అద్భుతమైన కెరీర్, అమూల్యమైన అంతర్ దృష్టి మూలం అని నేను ఖచ్చితంగా భావిస్తున్నాను. శ్రీమతి అన్నీ జార్జ్ మాథ్యూ, పబ్లిక్ ఫైనాన్స్‌లో 3 దశాబ్దాల అనుభవంతో, యూనియన్-స్టేట్ ఆర్థిక సంబంధాలపై లోతైన



అవగాహనను తెచ్చారు. డా. మనోజ్ పాండా మరియు డా. సౌమ్య కాంతి ఘోష్, ఆర్థిక పరిశోధన మరియు విధాన రూపకల్పనలో మీ సహకారం ఈ కమిషన్‌కు గొప్ప బలాన్ని చేకూర్చింది. మన రాష్ట్ర నిర్దిష్ట డిమాండ్లను సమర్పించే ముందు, నేను అన్ని రాష్ట్రాలను ప్రభావితం చేసే ఒక ముఖ్యమైన సమస్యను లేవనెత్తాలనుకుంటున్నాను, అవి కేంద్ర ప్రాయోజిత పథకాలు నిర్దిష్ట సందర్భాలలో సి ఎస్ ఎస్ కోసం ఒక సందర్భం ఉండవచ్చని మేము విశ్వసిస్తున్నప్పటికీ, రాష్ట్ర జాబితాకు చెందిన రంగాలలో పెరుగుతున్న భారీ వ్యయాలతో సి ఎస్ ఎస్ విస్తరణ మా అసలు బాధ్యతలను నిర్వర్తించడానికి మా సౌలభ్యాన్ని పరిమితం చేస్తుంది. ఇంకా, వాటి స్వభావం ప్రకారం, ఈ పథకాలు ఒకేరకమైన మార్గదర్శకాలను కలిగి ఉంటాయి. కేంద్ర పథకాలను యాక్సెస్ చేయడానికి రాష్ట్రాలపై తరచుగా కఠినమైన షరతులు విధించబడతాయి, ఇది అట్టడుగు స్థాయిలో పంపిణీ చేయడానికి రాష్ట్రాల సామర్థ్యాలను పరిమితం చేస్తుంది. రాష్ట్రాలు తమ నిర్దిష్ట అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా సి ఎస్ ఎస్ కార్యక్రమాలను రూపొందించడానికి అవసరమైన స్వయంప్రతిపత్తిని అందించాలని మేము ఆర్థిక సంఘాన్ని గౌరవపూర్వకంగా కోరుతున్నాము. తెలంగాణ కీలక దశలో ఉంది. రాష్ట్రం ఆర్థికాభివృద్ధిలో వేగంగా అడుగులు వేస్తున్నప్పటికీ, గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మేము ప్రస్తుతం ?6.85 లక్షల కోట్లకు పైగా రుణ భారంతో సతమతమవుతున్నాము. ఇది ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో గణనీయమైన పెట్టుబడుల ఫలితంగా ఉంది, అయితే మా వనరులలో ఎక్కువ భాగం ఇప్పుడు రుణ సేవల వైపు మళ్లించబడుతోంది. ఈ రుణాన్ని పునర్నిర్మించడంలో లేదా మరింత అభివృద్ధి కోసం వనరులను ఖాళీ చేయడంలో సహాయపడేందుకు అదనపు సహాయాన్ని అందించడంలో ఆర్థిక సంఘం మద్దతును మేము అభ్యర్థిస్తున్నాము. అదనంగా, కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను 41% నుండి 50%కి పెంచాలని మేము ప్రతిపాదిస్తున్నాము. సంవత్సరాలుగా, రాష్ట్రాలతో పంచుకోని సెస్‌లు సర్‌ఛార్జ్‌లు పెరిగాయి, మొత్తం స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాలు తక్కువ వాటాను కలిగి ఉన్నాయి. వర్టికల్ డెవల్యూషన్‌ను పెంచడం వల్ల రాష్ట్రాలు సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయడానికి, మౌలిక సదుపాయాల అంతరాలను పరిష్కరించడానికి స్థానిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడానికి అవసరమైన ఆర్థిక స్థలాన్ని ఇస్తుంది. ఇది కేవలం తెలంగాణకు మాత్రమే కాకుండా అన్ని రాష్ట్రాలకు సంబంధించిన డిమాండ్, ఇది మరింత



సహకార సమాఖ్య నిర్మాణాన్ని నిర్ధారిస్తుంది, ఇది మొత్తం దేశానికి ప్రయోజనం చేకూరుస్తుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం అని కూడా నేను నొక్కి చెప్పాలనుకుంటున్నాను. చారిత్రక కారణాల వల్ల అసమాన వృద్ధి ఉంది. తలసరి ఆదాయం ఎక్కువగా ఉన్నప్పటికీ, సంపద ఆదాయ పంపిణీలో పెద్ద అంతరం ఉంది. ఇలాంటి అసమానతల కారణంగానే ఈ ప్రాంతం గతంలో రాష్ట్ర సాధన ఉద్యమాలను చవిచూసింది. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కూడా అసమానతలను పరిష్కరించే విషయంలో పురోగతి నెమ్మదిగా ఉంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి, రాష్ట్రం మౌలిక సదుపాయాలపై సంక్షేమంపై గణనీయమైన డబ్బును ఖర్చు చేయవలసి ఉంటుంది. తలసరి ఆదాయం కారణంగా తెలంగాణ వంటి రాష్ట్రానికి వికేంద్రీకరణను తగ్గించే ఫార్ములాను అవలంబిస్తే, అసమానతల తగ్గింపునకు చర్యలు తీసుకోవడంలో అది రాష్ట్రాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది. ఈ దృష్ట్యా, సమాంతర విభజనను నిర్ణయించడంలో తలసరి ఆదాయాన్ని ప్రాథమిక సూచికగా



ఉపయోగించడాన్ని పునఃపరిశీలించాలని మేము ఫైనాన్స్ కమిషన్‌ను గట్టిగా కోరుతున్నాము. కేవలం తలసరి ఆదాయంతో శ్రేయస్సును కొలవడం వల్ల రాష్ట్రంలో ఉన్న అసమానతలను పరిష్కరించడానికి అవసరమైన వనరులను తెలంగాణ తిరస్కరించవచ్చు. ఆదాయ దూరానికి వెయిటేజీని భారీగా తగ్గించాలని మేము ప్రతిపాదిస్తున్నాము. దాని స్థానంలో, టి ఎస్ టి పి కంట్రిబ్యూషన్‌కి కనీసం 50% వెయిటేజీని జోడించడానికి సమాంతర విభజన సూత్రాన్ని సవరించాలని మేము సూచిస్తున్నాము. దేశం యొక్క డిజిపికి సహకారంపై దృష్టి కేంద్రీకరించడం విలువ సృష్టికి ఉత్ప్రేరకంగా రాష్ట్రాలను నేరుగా ప్రోత్సహిస్తుంది. జి ఎస్ డి పిపై అధిక ఉత్పాదకతను మెరుగుపరచడం, పెట్టుబడులను ఆకర్షించడం ఉద్యోగాలను సృష్టించడం, అంతిమంగా జాతీయ ఆర్థిక వ్యవస్థకు దోహదపడే సంస్కరణలను అనుసరించడానికి రాష్ట్రాలను ప్రోత్సహిస్తుంది. ఈ విధానం రాష్ట్రాలను మరింత పోటీగా మార్చడమే కాకుండా ప్రాంతీయ అసమానతలను తగ్గించడంలో సహాయపడుతుంది, అంతటా మరింత సమతుల్య వృద్ధిని ప్రోత్సహిస్తుంది.




నవభూమి

తెలంగాణ

అనుబంధం

11 సెప్టెంబర్,2024 బుధవారం పేజీలు:10

www.epaper.navabhoomi.in


# బీఆర్ఎస్ చేస్తే ఒప్పు...
# ఇతర పార్టీలు చేస్తే తప్పా

❑ కాంగ్రెస్, టీడీపీ ఎమ్మెల్యేలను ఎందుకు చేర్చుకున్నారు?

❑ పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన పాపాలే వెంటాడుతున్నాయి

❑ గతంలో పీఏసీ చైర్మన్ కాంగ్రెస్‌కు ఎందుకు ఇవ్వలేదు?

❑ భవిష్యత్తులో జరిగే ఎలాంటి పరిణామాలకైనా సిద్ధం

❑ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ గాంధీ సవాల్



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 10:** బీఆర్ఎస్ పార్టీ చేస్తే ఒప్పు కాంగ్రెస్ పార్టీ చేస్తే తప్పు ఎలా అవుతుందని శాసనసభ ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ గా ఎన్నికైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రశ్నించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన పాపాలే ఇప్పుడు వెంటాడుతున్నాయని, సహచర ఎమ్మెల్యేకు పీఏసీ చైర్మన్ పదవి ఇస్తే ఎందుకు జీర్ణించుకోలేకపోతున్నారని నిలదీశారు. భవిష్యత్తులో జరిగే ఎలాంటి పరిణామాలకైనా సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే గాంధీ ఛాలెంజ్ చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన విమర్శలను ఎమ్మెల్యే గాంధీ తిప్పి కొట్టారు. గతంలో తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ లో చేర్చుకొని మంత్రి పదవులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకుని ప్రతిపక్ష హోదా లేదనే నేపంతో పిఏసి చైర్మన్ పదవిని ఇవ్వలేదని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని బీఆర్ఎస్ ఆరోపించడం విడ్డూరంగా ఉందని, గతంలో ఈ పదవి ఎవరికి ఇచ్చారో గుర్తు చేసుకుంటే అర్థం అవుతుందని చురకలు అంటించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నోటికి వచ్చినట్టు మాట్లాడడం సరికాదని, తనను విమర్శించే వారితో చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే గాంధీ సవాల్ చేశారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి పనిచేస్తున్నానని, తాను పార్టీ మారలేదని వివరించారు. నేను సీఎంను కలిసినప్పుడు దేవుడి కండువా కప్పారని, తాను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోలేదని, హస్తం గుర్తు ఉన్న కండువా కప్పుకున్నానా అంటూ ఎదురు ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగానే శాసనసభ స్పీకర్ కు పిఏసి చైర్మన్ పదవి కోసం దరఖాస్తు చేసుకున్నానని చెప్పారు. తనకు అవకాశం కల్పించినందుకు స్పీకర్, ముఖ్యమంత్రి, శాసనసభ వ్యవహారాల మంత్రికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, నూతన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ధన్యవాదాలు తెలిపారు.

# చరిత్ర సృష్టించబోతున్న సీఎం రేవంత్ సొంతూరు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతూరు కొండారెడ్డిపల్లి చరిత్ర సృష్టించబోతోంది. రాష్ట్రంలోనే తొలి గ్రామంగా రికార్డ్ నెలకొల్పేందుకు రెడీ అవుతోంది. ఇప్పటికే అధికారులు సర్వే కూడా చేపట్టారు.

కొండారెడ్డిపల్లిని రాష్ట్రంలోనే పూర్తిస్థాయి సోలరైజ్డ్ గ్రామంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. కొండారెడ్డిపల్లిని రాష్ట్రంలోనే పూర్తిస్థాయి సోలరైజ్డ్ గ్రామంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్రంలో మోడల్ సోలార్ విలేజ్‌గా కొండారెడ్డిపల్లిని మార్చే ప్రక్రియను సంబంధిత అధికారులు ప్రారంభించా రు. రాష్ట్రంలో మోడల్ సోలార్ విలేజ్‌గా కొండారెడ్డిపల్లిని మార్చే ప్రక్రియను సంబంధిత అధికారులు ప్రారంభించా రు.టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ ఎండీ ముషారఫ్ ఫరూఖీతోపాటు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, రెడ్కో వీసీ, ఎండీ అనిల, సంస్థ డైరెక్టర్ కే రాములు, ఇతర శాఖల ముఖ్య అధికారులంతా.. మంగళవారం రోజున కొండారెడ్డిపల్లిలో పర్యటించారు.టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ ఎండీ ముషారఫ్ ఫరూఖీతోపాటు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, రెడ్కో వీసీ, ఎండీ అనిల, సంస్థ డైరెక్టర్ కే రాములు, ఇతర శాఖల ముఖ్య అధికారులంతా.. మంగళవారం రోజున కొండారెడ్డిపల్లిలో పర్యటించారు. కొండారెడ్డిపల్లిలో సుమారు 499 గృహ వినియోగదారులు, 66 కమర్షియల్ కస్టమర్లతో పాటు 867 వ్యవసాయ వినియోగదారులు, ఇతర కేటగిరిలతో కలుపుకుని మొత్తంగా 1451 విద్యుత్ వినియోగదారులు ఉన్నట్టు అధికారులు గుర్తించారు.

గ్రామస్తులు, రైతులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో అధికారులు మాట్లాడి.. ఈ పైలట్ ప్రాజెక్టు వివరాలు వివరించారు.

# వాజేడు నూతన తహసిల్దార్ వీరభద్ర ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ



**వాజేడు సెప్టెంబర్ 10 నవభూమి :-** అధికారుల ఉత్తర్వుల ఆదేశాల మేరకు వాజేడులో పనిచేసిన శ్రీనివాసరావు ను కలెక్టరేట్ కు బదిలీ చేశారు. కలెక్టరేట్ లో పని చేసిన తాసిల్దార్ వీరభద్ర ప్రసాద్ ను సోమవారం వాజేడు బదిలీ చేశారు.వాజేడు మండలం నూతన తాహాసిల్దార్ గా వీరభద్ర ప్రసాద్ మంగళవారం నూతన బాధితులు చేపట్టారు.

# మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం



**వాజేడు సెప్టెంబర్ 10 నవభూమి :-** వాజేడు ఎంపీపీ ఎస్ వాజేడు నాగారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులచే తయారుచేయబడిన మట్టి గణపతి-మహాగణపతి మూడు రోజులు నిద్రలు పూర్తి చేసుకున్న గణనాథుని చేసుకొని పాఠశాల నుండి ఊరేగింపుగా బయలుదేరి గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు, యువకులు భక్తిశ్రద్ధాలతో పాల్గొన్నారు..

# కబ్జాదారుల నుండి చెరువులను పరిరక్షించాలని రాష్ట్ర ఫిషరీస్ కోపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ చైర్మెన్‌కి వినతి పత్రం

## అందచేసిన సామాజిక నాయకులు కోడి సృజన్



**జన్నారం, నవభూమి :-** మండల కేంద్రంలోని మరియు ఆయా గ్రామాల్లో చెరువులు పూర్తిగా కబ్జాకు గురయ్యాయని వాటిని త్వరిత గతిన కబ్జాల నుండి విడిపించి, కబ్జాకు పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం హైదారాబాద్ లోని మసబ్ ట్యాంక్ లోని మత్స్య భవన్లో తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ ఛైర్మెన్ శ్రీ మెట్టు సాయి కుమార్ ని కలిసి వినతి పత్రం అందించిన నాయకులు కోడి సృజన్. అనంతరం ఛైర్మెన్ మెట్టు సాయి కుమార్ స్పందిస్తూ అతి త్వరలో కబ్జాలకు గురైన చెరువులపై అధికారులతో సర్వే చేపించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఉద్యమకారుడు ముద్దంగుల శ్రీను మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల

**పాల్వంచ సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** తెలంగాణా ఉద్యమకారుడు ముద్దంగుల శ్రీనివాస్ ఆకస్మిక మృతి పట్ల డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు సంతాపం తెలిపారు. మంగళవారం స్థానిక నవభారత్ రాజీవ్ నగర్ లోని ఆయన స్వగృహంలో భౌతికకాయానికి కొత్వాల పూల మాల వేసి నివాళులర్పించారు. ముద్దంగుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తెలంగాణా ఉద్యమంలో ఆయన నిర్వహించిన చురుకైన పాత్రను కొత్వాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాలోత్ కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు,మహా అన్నదానాలు,భజనలు









**కాటారం,సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలో పలు గ్రామాలలో వీధి వీధిన గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం రోజున సబ్ స్టేషన్ పల్లె గణేష్ మండపం వద్ద గణపతి నవరాత్రుల్లో బాగంగా ప్రత్యేక పూజలు, భజన , కీర్తనలు, మహా అన్న ప్రసాద వితరణ చేసారు. ఎర్రగుంటపల్లె గణేష్ మండపం వద్ద కుంకుమ పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి రోజు మధ్యాహ్నం ఎఱ్ఱగుంటపల్లె గణేష్ మండపం వద్ద అన్న ప్రసాద వితరణ ఉంటుందని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గౌరోజు శ్రీనివాస్ తెలిపారు. నవరాత్రుల్లో బాగంగా నాల్గవ రోజు గారెపల్లి గ్రామం లోని లక్ష్మీ దేవర ఆలయం లో గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి,మహా అన్నప్రసాద వితరణ చేసారు.ఈ మండపం వద్ద గణపతికి 51 కేజీ ల లడ్డు ను నైవేద్యంగా పెట్టారు.ఈ లడ్డూను నవరాత్రులు తర్వాత లక్కీ డిప్ ద్వారా తేయబడునని కమిటీ సభ్యులు తెలిపారు.రుసుం 10/- చెల్లించి గణేష్ మండపం వద్ద పేరు నమోదు చేసుకోగలరని మిత్ర మండలి సభ్యులు పేర్కొన్నారు.రెడ్డిగాండ్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద కూడా గణపతికి ప్రత్యేక పూజలు,కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహా అన్నప్రసాద వితరణ చేసారు. చింతకాని క్రాస్, ఆధర్శనగర్, కాటారం ముదిరాజ్ కులస్తులు ఆధ్వర్యంలో గణేష్ మండపాల వద్ద పూజాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. పూజా కార్యక్రమంలో భక్తులు భక్తి శ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.











# ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక
- ఇబ్రహింపల్లిలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం





**కాటారం,సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఇబ్రహీంపల్లి గ్రామంలో మంగళవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించి,ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరం ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.గ్రామంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,దోమలు కుట్టకుండా, పుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాల్లో కొబ్బరి బోండాలు,పాత టైర్లు,ప్లాస్టిక్ కవర్లు లేకుండా చూసు కోవాలని సూచించారు. మన ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్, కలరా, చికెన్ గున్యా వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఏంఎల్ఏచ్ పి డాక్టర్.గీత, ఏఎన్ఎం జి.సరళ ఆశా వర్కర్లు శారద,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరదలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన న్యూ డెమోక్రసీ



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** గత 20 రోజులుగా కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో తీవ్రంగా పంట నష్టం జరిగింది ప్రధానంగా మొక్కజొన్న, పత్తి, మిరప పంటలు రైతాంగని చేతికి రాకుండానే వరద పాలయ్యాయి. అనేక చోట్ల ఇసుక మేటలు చేశాయి. ఆ భూములు పూర్తిగా పనికి రాకుండా పోయాయి. వాగుల వేగానికి కొన్ని పొలాలు నామరూపాలు లేకుండానే ఉన్నాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇలాంటి విపత్కర సమయంలో ప్రభుత్వం ముందుకు వచ్చి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి ఎకరానికి 50,000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అధికారులు తక్షణమే ఉంటా నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఒకవైపు కోలుకోని విధంగా పంట నష్టం జరిగితే, మరోవైపు జిల్లాలో నిరాశ్రయులుగా మిగిలాడు. రావిరాల సీతారాం తండా పూర్తిగా దెబ్బతిన్నాయి, చెరువులు కుంటలు పూర్తిగా తెగిపోయి ఊర్లకు ఊర్లోనే ముంచాయి. ఇలాంటి సమయాలు ఇబ్బందుల్లో ఉన్న ప్రజలను ప్రభుత్వం ముందుకు వచ్చి అన్ని రకాలుగా ఆదుకోవాలని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలి సంఘం ( %ూఖఎఎం% ) ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్లో జె సి కి వినతిపత్రం అందజేశారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆ పార్టీ నాయకులు ఎస్.కె మధార్, సనప పుమ్మయ్య, ఎండి ఫర్పుద్దీన్, డి ఉపేందర్, ఎస్ కే బాబు తదితరులుఉన్నారు.

# భీమారం మండల కేంద్రంలో ఎంపిడిఓ ఆకస్మిక తనిఖీలు







**మంచిర్యాల జిల్లా, భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 10 ( నవభూమి):** భీమారం మండల కేంద్రంలోని భీమారం, పొలంపల్లి, ఆరెపల్లి గ్రామపంచాయతీలలో ఎం పి డి ఓ సత్యనారాయణ గౌడ్ ఆకస్మికంగా తనిఖీచేశారు. భీమారం గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ కార్యక్రమాలను తనిఖీ చేశారు. ఆరేపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను, అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. పొలంపల్లి గ్రామంలోని అంకుషాపూర్ లో గల అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి జాగ్రత్తగా ఉండాలని, శానిటేషన్ చేయటానికి ప్రత్యేక డ్రైవులు నిర్వహించాలని పంచాయతీ సెక్రటరీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సతీష్ రెడ్డి మరియు పంచాయతీ సెక్రటరీలు సిబ్బంది పాల్గొన్నారు.

# జన్నారం మండలంలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**జన్నారం,నవభూమి:-** పెళ్లి చేసుకున్న పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా రూ.1 లక్షతో పాటు తులం బంగారం త్వరలో ఇస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పథకం పేద కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో దోహద ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వ పథకాల వల్ల పేద కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని,రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమ కోసం పెద్దపీట వేస్తోందన్నారు. తపాల్ పూర్, రోటిగూడ, చింతగూడెం, తిమ్మాపూర్, రాంపూర్ గ్రామంలో ఇటీవల భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులను, పంటలను ఆయన పరిశీలించారు. ఆయా గ్రామాలలో ఇటీవల చనిపోయిన బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. అనంతరం కిష్టాపూర్ లో గతంలో ఆ గ్రామానికి చెందిన స్వామి, ఎమ్మెల్యే గెలిచాక వినాయకుని వద్ద 101 టెంకాయలను కొడతామని మొక్కుకోవడంతో ఎమ్మెల్యే నూట ఒక్క టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీఓ ఠాగూర్ శశికళ, ఎస్సై రాజవర్ధన్,ఎంపీఓ జలంధర్, ఎమ్మార్వై భానుచందర్, కాంగ్రెస్ పార్టీ నేతలు, పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వాజేడు సెప్టెంబర్ 10 నవభూమి :-**వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం పాయబట్ల, దూలపురం, కొప్పుసూరు, ప్రగల్లపల్లి, మొరుమూరు జెడ్ ,గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించి వైద్య పరీక్షలు చేసి జ్వరం,దగ్గు, జలుబు,కీళ్ల నొప్పులు ఉన్న వ్యక్తులకు మందులు అందజేశారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అల్లం అప్పయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ భవ్య శ్రీ ఆదేశాల మేరకు వైద్యులు ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. పలు గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ సెక్రెటర్ తన సిబ్బందితో మురికి గుంటలలో తిమోపాస్ మందును చల్లించారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాజేడు వైద్యాధికారి కొమరం మహేందర్, పల్లె దవఖాన వైద్యాధికారి జ్ఞానస, హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి,వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు అంగన్వాడి టీచర్స్ గ్రామస్తులు పాల్గొన్నారు.









# అట్టహాసంగా టీచర్స్ డే వేడుకలు

**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి అధ్యక్షతన రావ్ బహదూర్ వెంకట్రామిరెడ్డి ఉమెన్స్ కాలేజ్ నారాయణగూడ లో టీచర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో గురువులు చేసిన సేవలను గౌరవిస్తూ గురువులకు విద్యా ప్రదాత గురుసేవ పురస్కారాలు ప్రధానం చేయడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిలు గా రాష్ట్ర రెడ్ క్రాస్ ప్రధాన కార్యదర్శి డా. శ్రీరాములు, ఫెలీనా మిస్సెస్ ఇండియా విన్నర్ డాక్టర్ సూర్య రేవతి మెతుకూరు, ప్రఖ్యాత న్యూమరాలజిస్ట్ దైవజ్ఞశర్మ, రెడ్ క్రాస్ వరంగల్ స్టేట్ ఎంసీ సభ్యులు ఈవి శ్రీనివాస్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర రెడ్ క్రాస్ ప్రధాన కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ.. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుండి అంచెలంచెలుగా ఎదిగి భారత దేశ రెండవ రాష్ట్రపతిగా సేవలందిన తీరు మనందరికీ ఆదర్శమని, శూన్యాన్ని తొలగించి జ్ఞానమును ప్రసాదించే దేవదూత అని, రాయిలాంటి మనుషులను అందమైన శిల్పాలుగా చెక్కే శిల్పి గురువు అని అందుకే ప్రతి ఒక్కరి జీవితంలో గురువుకు ప్రత్యేకమైన స్థానం ఉంటుందని తెలిపారు. రెడ్ క్రాస్ హైదరాబాద్ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా గురువులందరికి టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. లోకం తెలియని పసివాడైన, లోకాలేలే పైవాడైనా, ఆది గురువు నీ తల్లిని మొదలు, జ్ఞానం పంచే ప్రతి ఒక్కరిలో కొలువుండేది గురువే కదా, కనిపించే గురువే దైవం కదా..!!! అని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులను గౌరవించాలని తెలిపారు. మేము రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రతిసారి ఉపాధ్యాయుల సేవలను




కొనడుతూ వారికి అవార్డులను ప్రధానం చేయడం జరుగుతుందని, భవిష్యత్తులో కూడా గురువులను గౌరవిస్తూ టీచర్స్ డే వేడుకలు జరుపుతామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా అసఫ్ జాహి వంశస్థులు 9వ నవాబ్ రౌనహ్ యార్ ఖాన్, రాష్ట్ర రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కమిటీ సభ్యులు డా. బి విజయ్ భాస్కర్ గౌడ్, హైదరాబాద్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కృష్ణ యాదవ్, మార్క్ ఇన్ఫ్రా బిల్డర్ అండ్ డెవలపర్ ఎండి మాజీద్, మరియు రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు ఏవి రావు, వీరమని, సందేశ్, వినయ్ కిషోర్, జ్యోతి, అభిషేక్, మాజీ ఎంసీఏ సభ్యులు మహమ్మద్ రియాజుద్దీన్, హైదరాబాద్ డివిజనల్ కన్వీనర్ ధర్మతేజ, సికింద్రాబాద్ డివిజనల్ కన్వీనర్ ఆయుబ్ ఖాన్, అవార్డు గ్రహీతలు, రెడ్ క్రాస్ వాలంటీర్లు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పోరాట స్ఫూర్తి నింపిన ఐలమ్మ

## ■ సిపిఐ ఆధ్వర్యంలో ఘన నివాళి

**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 10:** సాయుధ తెలంగాణ పోరాటంలో కీలక భూమిక పోషించిన చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నింపిందని సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. ఐలమ్మ తిరుగుబాటు తరువాత సాయుధ పోరాటానికి ఒక కొత్త ఊపు వచ్చిందని సామాన్యులు సైతం సాయుధ పోరాటం వైపు ఆకర్శితులైయ్యారన్నారు. చిట్యాల ఐలమ్మ 39వ వర్ధింతి సందర్భంగా పాత కలెక్టరేట్కు ఎదురుగా ఉన్న ఆమె విగ్రహానికి సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు తదితరులు మంగళవారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఐలమ్మ వెనుకబడిన తరగతుల జాతికి చెందిన మహిళా అని అక్కడ భూస్వామ్య పెత్తందార్లు ఆమెను వెట్టి చేయాలని ఒత్తిడి తెచ్చారని దానికి ఆమె అంగీకరించక సంఘాన్ని ఆశ్రయించిందన్నారు. విస్నూర్దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి నేతృత్వంలో ఐలమ్మసాగుభూములను విచ్ఛిన్నం చేయడమేగాక పండిన పంటను సైతం



జమిందార్ అనుచరులు దోచుకెళ్లేందుకు ప్రయత్నించారన్నారు. ఈ క్రమంలో ఐలమ్మ ఎదురు నిలిచి భూస్వామ గుండాలను తరమి కొట్టిందన్నారు

## చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన నాయకులు

### ఘనంగా చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు



**కాటారం, సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రం లోని గారెపల్లి కూడలి లో చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి కాటారం గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ గ్రామ రాజకులతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే బహుజన్ సమాజ్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు, యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు లు కూడా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఐలమ్మ చేసిన సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి పోరాట స్ఫూర్తిని మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ స్మరించుకున్నారు. తెలంగాణ మహిళా శక్తికి, బహుజన ధీరత్వానికి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని అన్నారు. మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు రాజబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఇమిడి వున్నదని కొనియాడారు.

## బదిలీపై వెళ్లిన గురుకుల ఉపాధ్యాయులకు సన్మానం



**చొప్పదండి, సెప్టెంబర్ 10 (నవభూమి):** చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాలలోని ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లగా వారిని ప్రిన్సిపల్, గురుకుల సిబ్బంది మంగళవారం సన్మానించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ చొప్పదండి గురుకుల పాఠశాలలోని విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారని అన్నారు. తాము వేరే గురుకులాలలో పనిచేసిన చొప్పదండి గురుకులాన్ని మరిచిపోలేమని చెప్పారు. ఇక్కడ ఉద్యోబోధన చేసిన పనితీరుపై వారు సంతృప్తిని వ్యక్తం చేసి విద్యార్థులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎల్ స్వాతి, వైస్ ప్రిన్సిపల్ పద్మజ అలివేలు దీప్తి , ప్రధాన కార్యదర్శి కొత్తూరు సుధాకర్, కోశాధికారి లంక అజయ్ కుమార్, ఉపాధ్యక్షులు విజయ, గురుకుల ఉపాధ్యాయ సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్తక సంఘం వినాయకుని మండపంలో ఆంజనేయ స్వామికి 3116 అప్పలతో మాలాలంకరణ

### హనుమాన్ చాలీసా పారాయణం

**పాల్వంచ సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** పట్టణ పరిధి లోని వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విఘ్నేశ్వరుని నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా నాలుగవ రోజైన మంగళవారం వర్తక సంఘం కన్వీనర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, ఉత్సవ కమిటీ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజులక్ష్మి ఆధ్వర్యంలో సుమారు 200 మంది మహిళా భక్తులతో 3,116 అప్పలతో ఆంజనేయ స్వామి కి మాలాలంకరణ, నైవేద్య ప్రసాదంతో వేద పండితులు నాని శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అదే విదంగా 11సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. 1008 తమల పాకులతో సహస్ర అర్చన నిర్వహించారు. ఈ పూజలకు కావలసిన ఏర్పాట్లన్ని ఉత్సవ కమిటీ సెక్రటరీలు బచ్చు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### సిపిఎం, రైతు సంఘం, రజక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో,

## సాకలి ఐలమ్మ ఘనంగా వర్ధంతి వేడుకలు

- తెలంగాణ యుద్ధబేరి, కామ్రేడ్ వీరనారి సాకలి ఐలమ్మ కు విప్లవ జోహార్లు,,
- సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి





**వీపనగండ్ల సెప్టెంబర్ 11 నవభూమి–** సిపిఎం, రైతు సంఘం, రజక సంఘం ఆధ్వర్యంలో వీపనగండ్ల మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సభను నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా సాకలి ఐలమ్మ చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోపి, రైతు సంఘం నాయకులు ఎతం కృష్ణయ్య, ఎస్. రవీందర్ రెడ్డి, బాలస్వామి, సిపిఎం నాయకులు మురళి, జక్కుల ఆశన్న, సిహెచ్ వెంకటయ్య, ఈశ్వర్, నాయకులు పూలమాలవేసి, పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, రైతు సంఘం నాయకులు ఎత్త%శీ% కృష్ణయ్య, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మునిగొండ గోపి మాట్లాడుతూ,, 1919లో వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా కామ్రేడ్ ఐలమ్మ జన్మించింది. పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది, వీరికి ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తే వారికి జీవనాధారం. 1940–44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది ఐలమ్మ. మల్లంపల్లి భూస్వామి కొండలరావుకు పాలకుర్తిలో 40 ఎకరాల భూమి ఉండగా ఐలమ్మ కౌలుకు తీసుకుంది, అందులో నాలుగు ఎకరాలు సాగుచేశారు. పాలకుర్తి పట్వారీ వీరమనేని శేషగిరిరావుకు ఐలమ్మ కుటుంబానికి విరోధం ఏర్పడింది, జీడి సోమనర్సయ్య నాయకత్వంలో ఆంధ్రమహాసభ ఏర్పడింది. ఐలమ్మ ఆ సంఘంలో సభ్యురాలు, పాలకుర్తి పట్వారీ శేషగిరిరావు ఐలమ్మను కుటుంబంతో వచ్చి తన పొలంలో పనిచేయాలని ఒత్తిడి చేయడంతో పనిచేయడానికి నిరాకరించింది, పాలకుర్తి పట్వారీ పప్పులుడకక అయిలమ్మ కుటుంబం కమ్యూనిస్టుల్లో చేరిందని విసునూర్ దేశ్ముఖ్ రాపాక రాంచంద్రారెడ్డికి ఫిర్యాదు చేశాడు, కేసులో అగ్రనాయకులతో పాటు అయిలమ్మ కుటుంబాన్ని ఇరికించారు. అయినప్పటికీ కోర్టులో తీర్పు దేశ్ముఖ్‌కు వ్యతిరేకంగా వచ్చింది, ఐలమ్మ కుమారులు ముగ్గురు పాలకుర్తి పట్వారీ ఇంటిని కూల్చి అదే స్థలంలో మొక్కజొన్న పంటను పండించారు. అనేక రకాలుగా నష్టపోయినప్పటికీ అయిలమ్మ కుటుంబం ఎర్రజెండాను వీడలేదు, ఈ దొరగాడు ఇంతకంటే ఇంక నన్ను ఏవిధంగా నష్టపెట్టగలడు' అని తనలో తాను ప్రశ్నించుకొన్నది. నీ దొరోడు ఏం చేస్తాడ్రా' అని మొక్కవోని ధైర్యంతో రోకలి బండ చేతబూని గూండాలను తరమి కొట్టింది, కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. అయిలమ్మ భూపోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారు. అలాగే 90 ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచారు. అయిలమ్మ భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగు వేలమంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు. 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నక్క ఆంజనేయులు, రాములు,రామకృష్ణ, నవీన్, రైతులు సంగ్యం వెం కటస్వామి, బాలపిరు, జానకి రాముడు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

- ఛత్తీస్గడ్ తెలంగాణకు రాకపోకలు అంతరాయం
- టేకులగూడెం జాతీయ రహదారిపై భారికేడ్ల ఏర్పాటు
- పేరూరు చందుపట్ల వద్ద రాకపోకలు నిలిపివేత






**వాజేడు సెప్టెంబర్ 10 నవభూమి:–** గోదావరి వరద ఉద్రితం మళ్ళీ ఉగ్రరూపం దాల్చింది గత నాలుగు రోజుల క్రితం నుండి తగ్గినట్టే తగ్గి, స్వల్పంగా పెరుగుతూ ఉంది గోదావరి తీర ప్రాంత ప్రజలు వరద ప్రభావం తప్పిపోయిందని ఊపిరి పీల్చుకునే లోపలే మళ్ళీ వర్షాలు మొదలయ్యాయి. భారీ వర్షాల కారణంగా సోమవారం పేరూరు గోదావరి నీటి మట్టం 17.380 మీటర్లకు చేరుకుంది సోమవారం రాత్రి టేకులగూడెం 163 జాతీయ రహదారిపై గోదావరి వరద నీరు చేరడంతో భారీకేట్లు ఏర్పాటు చేశారు. చత్తీస్గడ్ తెలంగాణ రాష్ట్రాలకు రాకపోకలు బంద్ అయ్యాయి అలాగే పేరూరు బ్రిడ్జి పై వరద నీరు ప్రవహిస్తుండటంతో చందుపట్ల, టేకులగూడెం, కృష్ణాపురం, వెళ్ళుటకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గోదావరి నీటిమట్టం వేగంగా పెరుగుతూ ఉండటంతో గోదావరి తీర పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాలు కారణంగా వాగులు, వంకలు దాటవద్దని, చేపల వేటకు వెళ్లరాదని రెవెన్యూ,పోలీస్ శాఖ అధికారులు ఇప్పటికే ప్రజలను అప్రమత్తం చేసే పనిలో గతం నుండే నిమగ్నమయ్యారు.

## క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించిన ఏఈఓ లయ

**కురవి సెప్టెంబర్ 10 నవభూమి:** భారీ వర్షానికి ఏర్పడిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో ఏఈఓ లయ మంగళవారం పరిశీలించారు. బలపాల గ్రామంలో భారీ వరదలకు కొట్టుకుపోయిన పంటలను ప్రభుత్వ సూచన మేరకు క్షేత్రస్థాయిలో వెళ్లి రైతులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు గొల్లపల్లి రజనీకాంత్,వేముల ప్రభాకర్,అయితం రామకోటి, వెంకటేశ్వర్లు,చెరుకుపల్లి మోహన్,రాయల్ నరేష్,ఊరు శ్రీను,చెరుకుపల్లి జగదీష్, రొయ్యల వీరభద్రం, మేళ్లచెరువు దేవయ్య,ఊరు సైదులు, నారపాటి వనిత,ఐతం ఉప్పలమ్మ,గొల్లపల్లి లక్ష్మి, దైద నిర్మల,రాయల చిన్న సైదమ్మ, రొయ్యల రాజ్యం తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ ఆసరాకు జనం జేజేలు

## ■ ప్రజల మనసు గెలుచుకున్న ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్



**మద్దినేని గుట్టయ్య / మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి** – ఏదైనా కష్ట కాలంలోనే నిజం వెలుగులోకి వస్తుంది. గత కొద్ది రోజులుగా మహబూబాద్ జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు జిల్లా అతలాకుతలమైన విషయం విధితమే. ఇలాంటి విపత్కర పరిస్థితిలో సహాయపడ్డ వారిని మర్చిపోరు. ఉద్యోగ విధులకే పరిమితమైతే ఈ విపత్కర పరిస్థితుల్లో అంత భారీగా చొరవ అవసరం లేకుండా ఉంటుంది ఉద్యోగ ధర్మంతో పాటు మానవత్వం కూడా తోడు అయితేనే సాటి వ్యక్తి కష్టాల్లో ఉంటే తాను సహాయపడాలని ఆ కష్టాల్లో భాగస్వామిగా ఉండాలని కోరుకుంటాడు అందులో నిమగ్నం అవుతాడు. సాటి వ్యక్తులను ప్రాణాల నుండి కూడాకాపాడుతారు. అది మానుకోట పోలీసులు ధైర్య సాహసాలతోతెగించారు. వరదల నుండి తమ వంతు పాత్ర పోషించారు. అందుకే సీఎం నుండి జిల్లా ప్రజల వరకు పోలీసులకు జేజేలు పలుకుతున్నారు. మహబూబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ వరదలను ముందస్తుగానే పసిగట్టి అన్ని పోలీస్ స్టేషన్లో ఉన్న పోలీస్ సిబ్బందిని అలర్ట్ చేశారు. దీనికి తోడుప్రజలకు ఏమైనా ప్రమాదం జరిగితే 100కు ఫోన్ చేయటం అందరికీ తెలిసింది 100 నెంబర్ దాదాపుగా గ్రామంలోని మెజార్టీ ప్రజలకు తెలుసు. యాక్సిడెంట్లే కాదు ఇతర సమస్యల సందర్భంలో కూడా 100కు ఫోన్ చేస్తారు. అదే వరదల సమయంలో కూడాఉపయోగపడింది. మరిపెడ మండలంలోని సీతారాం తండా ఆకేరు ఓరవడికి నిండా మునిగిపోయి ప్రజలు ప్రమాదంలో పడిన సమయంలో సీరోల్ ఎస్సై సాహసోపేతంగానే వారిని కాపాడాడు. ప్రమాదాలు ఉన్నచోట ముందే పసిగట్టిన పోలీసులు అటువైపుగా ఎవరు పోకుండా కట్టుదిట్టమైన ఏర్పాటు చేయడమే గాక రాత్రి సమయంలో కూడాగస్తీ ఏర్పాటు చేశారు. వారి వరదలతో దెబ్బతిన్న రాకపోకలను వెంటనే పునరుద్ధరించడం కోసం మౌబాద్ మరిపెడ మధ్యలో ఉన్న ఆఖరి వద్ద తాత్కాలిక రోడ్డును జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో మరమ్మతులు చేయడం వల్ల రాకపోకలు ఎలా కొనసాగుతున్నాయి. మరిపెడ మండలం ఉగ్గంపల్లి గ్రామం వరదల వరదలకుపూర్తిగా గ్రామంలోని ప్రజలు నిరాశ్రయులుగా 150 కుటుంబాలకు నిత్యవసర సరుకులను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. మరిపెడ సిఐ రాజు గౌడ్, ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో ఈ పంపిణీ కొనసాగింది. పూర్తిగా దెబ్బతిన్న సీతారాం తండా కూడా సహాయ సహకారాలు అందించారు. బయ్యారం మండలంలోని మొట్ల తిమ్మాపురం గ్రామానికి రాకపోకలు బంద్ అయ్యాయి. వాగులు ఉధృతంగా ప్రవహించడం వల్ల ఆ గ్రామంలోని ప్రజలు మండల కేంద్రానికి కూడా రాయని పరిస్థితి. గతంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఓ కార్యక్రమానికి పోయి ప్రేమించడం వల్ల అక్కడే ఆగిపోయాడు. ప్రస్తుతం ఈ భారీ వర్షాలకు పొంగి ప్రవహించిన వాగుల వల్ల బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో బయ్యార సీఐ రవికుమార్, ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చేరుకొని నిత్యవసర సరుకులను అందజేశారు. డిఎస్పి కూడా ఈ పంపిణీలో ఉన్నారు గూడూరు మండలంలోని దొరవారి తిమ్మాపురం ఉధృతంగా వచ్చిన వరదల వల్ల వాగులన్ని పొంగి ప్రవహించడం వల్ల రాకపోకలునిలిచిపోయాయి. ఈ గ్రామాన్ని అక్కడి నుంచి తరలించడం కోసం ప్రభుత్వ అనేకసార్లు ప్రయత్నం చేసినప్పటికీ గిరిజనులు అక్కడే ఉంటామని మొండికి వేయడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. కానీ భారీ వర్షాలు వస్తే మాత్రం ఆ గ్రామం పూర్తిగా ఓ దీపం లాగానే ఉంటుంది. చుట్టూ వాగులు మధ్యలో ఊరు ఇక ఆ ఊరుకు బయటి





ప్రపంచానికి సమాచారం ఉండదు. ఆ ఊరు ఆ ఊరు ప్రజలు బయటికి రారు బయట ఉన్న ప్రజలు ఆ ఊరుకు ఊరు అలాంటి స్థితిలో ఉన్న ఆ ఊరు . ఈ భారీ వర్షాలకు బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయినవి. ఈ భారీ వర్షాల వల్ల ఆ గ్రామం మొత్తం నిండా మునిగింది దీంతో ఇంటి సరుకులు అన్ని నీటిలోనే మునిగి పోయాయి. ఇంటికి కూడా ఇబ్బంది ఏర్పడుతున్న పరిస్థితుల్లో గూడూరు సిఐ బాబురావు తా మున్నామని ఎవరు అధర్య పడవద్దని ఆ గ్రామానికి నిత్యవసర సరుకులు పంపిణీ కోసం సిఐ చాలా ఇబ్బందులు పడ్డాడు. ఆ గ్రామానికి పోవడానికి రహదారి లేదు ట్రాక్టర్లు కూడా దిగబడుతున్నాయి. గ్రామానికి చేరుకోవాలంటే పొలం గట్ల పైనుండే నడవాలి పరిస్థితి. అయినా సీఐ ఆ గ్రామానికి చేరుకోవాలని సంకల్పంతో ముందుగా ట్రాక్టర్ పైన సరుకులను తీసుకొని వాగులు దాటుకుంటూ పోయినప్పటికీ గ్రామాన్ని చేరుకోవడం ఇబ్బందిగానే ఏర్పడింది. చివరికి సరుకులను మూసుకుంటూ సిఐ బాబురావు కొత్తగూడ గంగారం ఎస్సైలు గిరిధర్ రెడ్డి, కుష కుమార్, రవికుమార్, పోలీస్ సిబ్బందితో కలిసి అనేక ఇబ్బందులు పడుతూ ఆ గ్రామానికి చేరుకున్నారు. 15 రోజులకు సరిపడా అన్ని రకాల సరుకులను అందజేశారు. ఆపద్బంధువుల వచ్చి తమను ఆదుకున్న సీఐ బాబురావు సలాం అన్నారు ఆ గిరిజనులు. కేసముద్రం మండలంలో కూడా 100 కుటుంబాలకు మహబూబాబాద్ రూరల్ సీఐ సీఐ స రవయ్య, కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజు ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మొత్తానికి వారి వర్షాల వల్ల పోలీసులు అందించిన సహాయ సహకారాలు ప్రజలు మర్చిపోరు. ప్రభుత్వం కంటేముందుగా, వివిధ పార్టీల కంటే ముందుగా పోలీసులే ముందు వరుసలో ఉన్నారు. ఆపదలో ఉన్నవారికితామున్నామని భరోసా కాదు ఆచరణలో చూపించారు. పోలీసులు చూపించిన చొరవకు, నిరాశ్రయులైన చోట ఆ గ్రామంలోని ప్రజలకు









తాత్కాలికంగా పొట్ట నిండటం కోసం సరుకులను అందజేశారు, కొన్నిచోట్ల రహదారుల ఏర్పాటు చేశారు రాకపోకలు కొనసాగే విధంగా కృషి చేశారు. ప్రత్యేకంగా జిల్లా పోలీసులకు, జిల్లా ఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జిల్లా ప్రజలు. ఆపద వస్తే, ఆ సమయంలో ఆదుకోవటానికి ముందు వచ్చిన వారిని బాధితులు మర్చిపోరు ఆపదలో ఆదుకున్న జిల్లా ఎస్పీని కూడా ప్రజలు మర్చిపోరు.

# విలేఖరి ముసుగులో పెద్ద ఎత్తున రేషన్ బియ్యం దందా

**బోనకల్, నవభూమి, సెప్టెంబర్ 10:** విలేకరి ముసుగులో రేషన్ బియ్యం దందా నిర్వహిస్తున్న వ్యక్తిపై స్థానిక పోలీస్ స్టేషన్ లో మంగళవారం కేసు నమోదు అయింది. గత కొన్నేళ్లుగా విలేకరి ముసుగులో పెద్ద ఎత్తున రేషన్ బియ్యం దందా కొనసాగిస్తున్నాడని స్థానికుల విశ్వాసనీయ సమాచారంతో టాస్క్ ఫోర్స్ అధికారులు దాడి చేయగా ఎనిమిది క్వింటాల రేషన్ బియ్యం పట్టుబడినట్లు మండల ఎస్సై కడగండ్ల మధుబాబు మధిర సివిల్ సప్లై నాయబ్ తహసిల్దార్ అక్కిరాజు రామచంద్రరావు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన షేక్ పెంట్ సాహెబ్ తాను విలేకరినంటూ గత కొన్ని సంవత్సరాలుగా గోవిందాపురం తో పాటు చుట్టూ పక్కల గ్రామాలలో ప్రజలనుంచి అతి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నాడు. కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని ఆంధ్ర ప్రాంతానికి తరలిస్తున్నాడు. ఈ క్రమంలో ప్రజల నుంచి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్న విషయాన్ని స్థానికులు టాస్క్ ఫోర్స్ అధికారులకి విశ్వసనీయ సమాచారం అందించారు. దీంతో టాస్క్ ఫోర్స్ అధికారులు రెండు రోజుల క్రితం షేక్ పెంట్ సాహెబ్ కు చెందిన స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 8 క్వింటాల రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. పట్టుకొన్న రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ అధికారులు మధిర సివిల్ సప్లై అధికారులకు సమాచారం ఇచ్చి స్థానిక పోలీసులకు భద్రత కోసం అప్పగించారు. మధిర సివిల్ సప్లై నాయబ్ తహసిల్దార్ అక్కిరాజ్ రామచంద్రరావు పట్టుబడ్డ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని పంచనామ నిర్వహించి మధిర తరలించారు. షేక్ పెంట్ సాహెబ్ పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు షేక్ పెంట్ సాహెబ్



పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా రెడ్డి మృతి బాధాకరం

## బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడు అభిమన్యు రెడ్డి ,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి



**జడ్చర్ల నవభూమి ప్రతినిధి :** జడ్చర్ల మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు డా సి. లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా రెడ్డి అకాల మృతి తనను తీవ్రత దిగ్భ్రాంతికి గురి చేసిందని జడ్చర్ల నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడు అభిమన్యు రెడ్డి విచారం వ్యక్తం చేశారు. లక్ష్మారెడ్డి అడుగుజాడల్లో నిలిచి రాజకీయంగా వెన్నుదనగా ఉన్న శ్వేత లక్ష్మారెడ్డి లేరన్న వార్తను తాను జీర్ణించుకోలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, సానుభూతిని వ్యక్తం చేస్తున్నానని, ఆమే పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అయ్యవారిపేటలో వైద్య శిబిరం, పేరూరు వైద్యాధికారి రహిల్



**వాజేడు సెప్టెంబర్ 10 నవభూమి :-** మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అయ్యవారిపేటలో మంగళవారం ప్రాథమిక వైద్యాధికారి రహిల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 128 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి జ్వరం, దగ్గు,జలుబు, కీళ్ల నొప్పులు ఉన్న వ్యక్తులకు తగు మందులు అందజేశారు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీను, ఏఎన్ఎం శ్రీదేవి,శారదా ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# చీకట్ల గంగరాజుకు సన్మానం

**చొప్పదండి, సెప్టెంబర్ 10 (నవభూమి):** చొప్పదండి మండల ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన చీకట్ల గంగరాజును కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి గంగరాజుకు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునగాల రాజేందర్ కాంగ్రెస్ నాయకులు పెరుమాండ్ల గంగయ్య, సత్తు శ్రీనివాస్, నిజానపురం చందు ముదిరాజ్ యువజన సంఘ సభ్యులు చీకట్ల కనకరాజు, చిల్ల శ్రీనివాస్, చిల్లా ఆంజనేయులు, పొన్నాల మధు , బీనవేని రాజు, పిట్టల నరసయ్య పాల్గొన్నారు.




# సారస్వత సమితి ఆధ్వర్యంలో కాళోజీ జయంతి వేడుకలు

- తెలంగాణ భాషా దినోత్సవ సందర్భంగా బాల గాయకుడు పుల్లూరి సమృద్ధ్‌కు చిరు సత్కారం





**కాటారం,సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** మహాకవి శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి, తెలంగాణ భాషా దినోత్సవ సందర్భంగా కాటారం మండల కేంద్రం లోని సంగీత సాహిత్య సౌరభాలకు నిలయ మైన జయశంకర్ సారస్వత సమితి తెలంగాణ గౌరవ అధ్యక్షులు గడ్డం లక్ష్మయ్య సధనంలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ముందుగా కాళోజీ నారాయణ రావు చిత్ర పటానికి పూల మాలలతో అలంకరణ చేసి కాళోజీ నారాయణరావు గారిని స్మరించు కోవడం జరిగింది.కాళోజీ సాహితీ సౌరభాలు చర్చా గోష్టి గా నిర్వహించి వారిని యాది చేసుకుంటూ పలు సాహితీ అంశాలు మననం చేసుకుంటూ ఆ మహాకవి కాళోజీ నారాయణ రావు గారిని స్మరించుకోవడం జరిగింది.అనంతరం చిన్న తనం నుంచే పద్యాలు,శ్లోకాలు,కీర్తనలు ఆలపిస్తూ సంగీతంలో చిరు ప్రాయంలో రాణిస్తున్న కాటారం మండల కేంద్రానికి చెందిన సాహితీ వేత్త పుల్లూరి నాగేశ్వర్ కుమారుడు ఆదర్శ ఉన్నత పాఠశాల కాటారం లో ఐదవ తరగతి చదువుతున్న బాల గాయకులు చిరంజీవి పుల్లూరి సంరుద్ద్ ను శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్య క్రమంలో శ్రీ చెన్నకేశవ ఆలయ కమిటి గౌరవ సభ్యులు శ్రీ దేవులపల్లి కుమారస్వామి, జయశంకర్ సారస్వత సమితి వ్యవస్థాపకులు గడ్డం లక్ష్మయ్య,రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ కాటారం మండల అధ్యకులు ఆలోతు ప్రతాప్,జిల్లా రిసోర్స్ పర్సన్ నల్లగొండ సురేశ్, ఉపాధ్యాయులు రవీందర్ నాయక్,రచయితలు, గాయకులు,సమూహ సభ్యులు సాహితీ వేత్త పుల్లూరి నాగేశ్వర్,అడప శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.అనంతరం చిరంజీవి సంరుద్ద్ ను శాలువాతో సత్కరించి భవిష్యత్తులో ఇంకా రాణించాలని అభినందనలు తెలియజేశారు.

# కాటారం సబ్ కలెక్టర్‌కు సమస్యల వివరణ

- మండలంలోని పలు సమస్యలను సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ దృష్టికి తీసుకెళ్లిన మండల కాంగ్రెస్ నాయకులు





**కాటారం,సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** కాటారం సబ్ కలెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన మయాంక్ సింగ్ ఐఏఎస్ ను మంగళవారం రోజున కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.కాటారం మండలంలో 501,418 సుందరాజుపేట శివారు 94 సర్వే నెంబర్లతో పాటు వివిధ గ్రామ పంచాయతీలో పెండింగ్ లో ఉన్న అసైన్ భూములకు ఆన్లైన్ పట్టాల పంపిణీకి కృషి చేయాలని కోరారు. గ్రామీణ ఎస్సీ,ఎస్టీ రైతులకు పట్టా పాస్ బుక్కులు అందిస్తే రైతు బంధు రైతు బీమా తో పాటు బ్యాంకు రుణాలు పొందే అవకాశం ఉంటుందని గత ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో నిరుపేద రైతులంతా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేక పోయారని తెలిపారు.ఐదు మండలాల పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన మినీ కాళేశ్వరం ప్రాజెక్టు పనులు పూర్తి అయ్యేలా చూడాలని ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందేలా చూడాలని కోరారు.కాటారం మండల మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ నాయని శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంభం రమేష్ రెడ్డి,భూపెల్లి రాజు,చీమల రాజు,ఆత్మకూరి కుమార్,కొట్టే ప్రభాకర్,అలీమ్,సమ్మిరెడ్డి,రామ్ నారాయణ తదితర రైతులు పాల్గొన్నారు.

# ఎంపీటీఓ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

- విప్లవ ధ్రువతార ఐలమ్మ
- తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత
- ఎంపీ ఓ లక్ష్మయ్య



**ములకలపల్లి సెప్టెంబర్ 10 నవభూమి:** ములకలపల్లి మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఎంపిఓ లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ ఓ లక్ష్మయ్య మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత అని సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895 సెప్టెంబరు 26 న ఓరుగంటి మల్లమ్మ సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించింది.వీరిది వెనుకబడిన కుటుంబం. చాకలి కులవృత్తే వారికి జీవనాధారం.పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది.వీరికి ఐదుగురు కుమారులు ఒక కుమార్తె.1940–44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ముఖ్,రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది అని అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా దొరా అని ఉత్పత్తికులాల బీసీ కులాల చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు.దొరా అని పిలువకపోతే ఉన్నతకులాలతో పాటు వారి అనుంగు ఉంపుడుకత్తెలలో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలలో బయటకు వచ్చేది. వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకుపడేవి. తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి,దగ్గరుండి అఘాయిత్యం చేయించేవారు. ఈ భూమి నాది పండించిన పంటనాది,తీసుకెళ్లడానికి దొరెవ్వడు,నా ప్రాణం పోయాకే ఈ పంట,భూమి మీరు దక్కించుకోగలరు అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10,1985 న అనారోగ్యంతో తుది శ్వాస విడిచింది అని మాట్లాడారు.

## ఘనంగా రేణుక మాతా అభిషేకం



**నర్సాపూర్ నవభూమి :** రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతాయని పాలట జయంతి శివ కుమార్ గౌడ్ దంపతులు కోరుకున్నారు. ఆది శక్తి పరాశక్తి అయినా ఎల్లమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలనిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 37 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాలట జయంతి శివ కుమార్ గౌడ్ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి సాగరిక కృష్ణ శర్మ వేద మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో ,రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్,సంజీవ్ రావు,శ్రీనివాస్ గౌడ్,లడ్డు , శ్రీధర్ గౌడ్,యాదగౌడ్, సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రాలాంటి చర్యలు రాష్ట్రమంతా చేయాలి



**చొప్పదండి, సెప్టెంబర్ 10 (నవభూమి):** హైడ్రా లాంటి చర్యలను రాష్ట్రమంతా విస్తరింప చేయాలని తెలంగాణ రాష్ట్ర మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ కోరారు. ముదిరాజ్ సంఘాల మత్స్యకారుల జీవనాధారమైన చెరువులు కుంటలు కబ్జాలకు గురవుతున్నాయని ఆయన వాపోయారు. హైడ్రా చర్యల పట్ల ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించారు. అనంతరం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులుగా పిట్టల వెంకటేశం ఉపాధ్యక్షులుగా నూనె శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పిట్టల సంపత్ గణవేని లచ్చయ్య తామర మల్లేశం నరసయ్య బినవేని మల్లేశం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరింత ఎదగాలి

### ఆకాంక్షించిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మెన్ గా నియమితులైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని మనస్ఫూర్తి గా ఆకాంక్షిస్తున్నట్లు కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి తెలిపారు. ప్రతినిత్యం ప్రజల కోసం పరితపించే నేత వీర్లపల్లి శంకర్ అని, ఇలాంటి కష్టపడే నాయకులకు ప్రజాభిమానం, పదవులు వాటి అంతట అవే వస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# కురవి మేజర్ గ్రామంలో ఏర్పడిన సమస్యలను పరిష్కరించండి

- గ్రామసభలో సిపిఎం నాయకుల వినతి పత్రం
- భారీ వర్షాలకు నష్టపోయిన పేదలకు 50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి
- ముంపుకు గురైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలు పరిష్కరించాలి



**కురవి సెప్టెంబర్10 నవభూమి:** కురవి గ్రామంలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం నాయకులు గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి క వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షానికి కొన్ని ఇండ్లు ధ్వంసం అయ్యాయని వాటిని గుర్తించి నష్టపరిహారంగా 50 వేల రూపాయలు చొప్పున ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని ఈ సందర్భంగా గ్రామ సభ ద్వారా ఫిర్యాదు అందజేశారు. నష్టపోయిన పేద ప్రజల ఇంట్లో నీరు చేరి నిత్యవసర వస్తువులతో పాటు బట్టలు తిండి గింజలు తడిసిపోయాయని దీంతో బ్రతకడమే భారంగా మారిన క్రమంలో పేదలను ఆదుకోవాలని విన్నవించారు. అదేవిధంగా ఇల్లు ధ్వజమైన





వారికి ఇందిరమ్మ పథకం ద్వారా పక్క ఇండ్లను మంజూరు చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. గత ప్రభుత్వ మంజూరు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తిగా ముంపుకు గురయ్యాయని ఇప్పటికీ ఇంటి ఆవరణంలో ఉన్న నీటిని తొలగించే ప్రయత్నం అధికారులు చేపట్టలేదని వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం బృందం నాయకులు కోరారు.

అదేవిధంగా గ్రామంలోని కోతులు, కుక్కల బెడద తీవ్రంగా ఉన్న గ్రామంలో వీధిలైట్లు, దోమల మందు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు., లేనియెడల నష్టపోయిన బాధితులతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మాలోత్ కిషన్ నాయక్, గంధసిరి జ్యోతిబసు, నిమ్మశెట్టి మురళి, కొలిపాక వీరేందర్, జి. పద్మ,రాజన్న,సమ్మయ్య, గంగవ్వ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు తమ హక్కుల కోసం ఉద్యమించాలి

### ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు



**కురవి సెప్టెంబర్ 10 నవభూమి:** చాకలి ఐలమ్మ ఉద్యమస్ఫూర్తితో నేటి మహిళలు తమ హక్కుల కోసం పోరాడాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు అన్నారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా కురవి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు ఈ సందర్భంగా జ్యోతి బస్సు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం నైజాం రజాకార్లతో, రామచంద్రారెడ్డి లాంటి దొరలతో పోరాడి., దొర దోపిడిని వ్యతిరేకిస్తూ తన ఇల్లును కమ్యూనిస్టు కార్యాలయంగా మార్చి కమ్యూనిస్టు దళ నాయకులను చేసి పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి పీడన, అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అంతేకాకుండా వెట్టిచాకిరి విముక్తి కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించారున్నారు. నేటి ఈ సమాజంలో మహిళల పట్ల అనేక అత్యాచారాలు జరుగుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తూ ఫోక్సో,నిర్భయ లాంటి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేటి తరం మహిళలు సైతం చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకుని ఉద్యమించాలని తమ హక్కుల కోసం పోరాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్,గణేష్,వినీల్, భరత్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కారోబర్‌ల సంఘం ఇంచార్జ్ గా మెండ మల్లేష్ నియామకం



**కాటారం, సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కారోబార్ల సంఘం జిల్లా ఇన్చార్జిగా మెండ మల్లేష్ ను రాష్ట్ర కారోబర్ ల సంఘం అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జిల్లాల ఇన్చార్జి నియమాకాలో భాగంగా మెండ మల్లేష్ ను నియమించినట్లు ఓ ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మల్టీ పర్పస్ విధానాన్ని తీసుకు వచ్చి కారోబార్లను ఇబ్బందులకు గురిచేసింది అని కనీసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించ కుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వవలసి ఉండగా కేటగిరీ లను విభజించి 51 వ జీవోను రద్దు చేసి 60 జీవోను అమలు చేయాలని ధర్నాలు రాస్తారోకో లు చేసిన మమ్మల్ని గత ప్రభుత్వం పట్టించుకోక పోయిందని పంచాయతీ కారోబర్ ల ఉసురు తగిలి పోయిందని మండిపడ్డారు. ఈ ప్రజా ప్రభుత్వ పాలనలో మా సమస్యలు కారోబార్ లను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క,ఐటీ శాఖ,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ల పై మాకు పూర్తిగా హామీలను నెరవేరుస్తారని మాకు నమ్మకము ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వివిధ జిల్లా నుండి వచ్చిన జిల్లా నూతన జిల్లా ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియాను కలిసిన తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



షాద్ నగర్ నవభూమి ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రజాభవన్ లో 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియాను మర్యాదపూర్వక కలవడం జరిగిందని కేశంపేట మాజీ జెడ్పిటిసి సభ్యురాలు, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి తెలిపారు. ఆర్థిక సంఘం సభ్యుల తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా గ్రామీణ స్థానిక సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పంచాయత్ రాజ్ శాఖ ఆహ్వానం మేరకు పాల్గొన్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల సభ్యుల సలహాలు, సూచనలు కోరడం జరిగిందని వివరించారు.

# భక్తి శ్రద్ధలతో గణపతి నిమజ్జనం



కాటారం,సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి: కాటారం మండల కేంద్రం లోని గారెపల్లి లో గణపతి నవరాత్రుల నాల్గవ రోజులో భాగంగా మూడు రాత్రులు ఉత్సవాలు జరిపుకొని మంతెన సురేష్ సుస్మిత లు ఏర్పాటు చేసిన గణపతి ని అంగరంగ వైభవంగా ఊరేగింపుతో తీసుకెళ్తూ కాళేశ్వరం గోదావరిలో నిమజ్జనం చేశారు. అర్చకుడు మాదుగుల నాగరాజు శర్మ గణపతి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం కు సాగనంపాడు. ఈ కార్యక్రమంలో మండల్ రాజమణి, కదారి గౌరమ్మ,వెంకటమ్మ, మెరుగు సునీత,వేమునూరి సౌజ,రామిళ్ళ తిరుపక్క,కోరెళ్ల సమ్మక్క,నల్లబుగ్గ సమ్మక్క, అత్కూరి సువర్ణ,కోడిషల మనెక్క,పొట్ల తిరుమల, వేమునూరి నగేష్,మండల రాజు,చేకుర్తి వెంకటేష్, ధనుష్ కదారి,కిరణ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మంటపాలవద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలి: సిఐ ప్రకాష్ గౌడ్

చొప్పదండి, సెప్టెంబర్ 10 (నవభూమి): వినాయక మండపాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని సి ఐ ప్రకాష్ గౌడ్ నిర్వాహకులకు సూచించారు. వినాయక మండపానికి దగ్గరలో విద్యుత్తు సరఫరా చేసే వైర్లు ఉంటే అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షం పడుతున్నప్పుడు ఇనుప పైపులు మండపాలకు ఉంటే కరెంట్ షాక్ కొట్టే అవకాశం ఉంటుందన్నారు. ముందుగానే చెక్ చేసుకుని జాగ్రత్తలు తీసుకుంటూ మండపలను మెయింటైన్ చేయాలని చెప్పారు. మండపాలకు వచ్చే స్త్రీలు యువతులు చిన్నపిల్లలు ఇబ్బందులు పడకుండా భక్తిశ్రద్ధలతో వినాయకుడికి పూజలు సమర్పించే వాతావరణాన్ని కల్పించాలని కోరారు. నిమజ్జనం సమయంలో విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లే సమయంలో దారి మధ్యలో విద్యుత్ వైర్లకు తగిలే ప్రమాదం ఉన్నందున తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కాలువలు చెరువుల వద్ద నిమజ్జనం చేసేటప్పుడు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. చొప్పదండి ఎస్ ఐ అనుష పోలీస్ సిబ్బంది,వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న కాటారం బట్టల వర్తక సంఘం

## ఖమ్మం వరద బాధితులకు లక్ష రూపాయల విలువైన బట్టల పంపిణీ



కాటారం,సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి: కాటారం మండలం లోని బట్టల వర్తక సంగం సభ్యులు అందరూ కలసి ఒక లక్ష రూపాయల విలువ జేసే బట్టలు ఖమ్మం వరద బాధితుల కోసం ఉచితంగా పంపిణీ చేయమని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలు మారుతికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి బట్టల వర్తక సంఘం అధ్యక్షులు బొల్లం రాజబాబు, ఉపాధ్యక్షులు పులి అశోక్,ప్రధాన కార్యదర్శి దోమల సురేష్,సంయుక్త కార్యదర్శి జిల్లెల్ల శ్రీశైలం, కోశాధికారి బచ్చు ప్రకాష్, కార్యవర్గ సభ్యులు గుల్లపల్లి శ్రీరామ్ మూర్తి,గంట సుధాకర్, తదితర సభ్యులు పాల్గొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలు మారుతి మానవత్వంతో వరద బాధితులకు అండగా నిలిచిన బట్టల వర్తక సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసాడు. బట్టల వర్తక సంఘం సభ్యులను పలువురు వ్యాపారస్తులు ప్రశంసించారు.

# మెదక్ ఎంపీ రఘునందన్ రావును కలిసిన బీజేవైఎం ఆర్టిఫి సభ్యుడు రఘునాథ్ రెడ్డి



వికారాబాద్ సెప్టెంబర్ 10 నవభూమి జిల్లా ప్రతినిధి– వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ ఎంపీ రఘునందన్ రావ ను మోమిన్ పేట కు చెందిన బీజేవైఎం ఆర్టిఫి కమిటీ సభ్యుడు రఘునాథ్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా బిజెపి పార్టీ గ్రామస్థాయిలో బలోపేతానికి బీజేవైఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీ రఘునందన్ రావు సూచించారు

# ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

(రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 10 నవభూమి) పట్టణ డిజె యజమానులు ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంగిస్తే చర్యలు తీసుకుంటామని పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. మంగళవారం డిజె యజమానులను ముందస్తూ చర్యగా (13) మందిని యజమానులను మండమక్రి తహశీల్దార్ ఎదుట హాజరు పరిచి వారిని బైండోవర్ చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేనందున వినాయక నవరాత్రులు పురస్కరించుకొని మండపాల వద్ద, వినాయక నిమజ్జనం రోజున ఎట్టిపరిస్థితుల్లోను డిజె లు పెట్టకూడదని తెలిపారు.



# కాటారంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



కాటారం,సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ధిక్కార స్వరానికి నిలువుటద్దం మహిళా లోకానికి స్ఫూర్తి ధీర వనిత చాకలి ఐలమ్మ గారి 39 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ పోరాట స్ఫూర్తిని మండల రజకులు స్మరించుకున్నారు. తెలంగాణ మహిళా శక్తికి,బహుజన ధీరత్వానికి ఐలమ్మ ప్రతీక అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఐలమ్మ పోరాటం గొప్పదనీ, ఉద్యమం లో వారి పోరాట స్ఫూర్తి ఇమిడి ఉన్నదని అన్నారు. ప్రజా వ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతి ఘటనా తత్వం ఎప్పుడూ రాష్ట్ర ప్రజానీకానికి ఆదర్శమని రజక సంఘం నాయకులు అన్నారు. ఐలమ్మ స్ఫూర్తిని కొన సాగించే దిశగా జయంతి ని తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్య క్రమంలో రజక సంఘం నాయకులు పున్నం శంకర్, సతీష్, సుమన్, అశోక్, రజినీకాంత్, కల్లుగుంట సురేష్, పైడాకుల సురేష్, మహేందర్, పవన్, హరీష్, శ్రీనివాస్, దేవయ్య, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల ఏకగ్రీవ ఎన్నిక



వాజేడు సెప్టెంబర్ 10 నవభూమి:– వాజేడు మండల గ్రామీణ వైద్యుల నూతన కమిటీని సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా చిలకమర్రి తిరుపతయ్య, అధ్యక్షులుగా కారుమంచి రత్న శంకర్, ఉపాధ్యక్షులుగా దేవులపల్లి హరిబాబు, కార్యదర్శిగా ఎగ్గడి కిషోర్, కోశాధికారిగా గోరు లీలా కుమార్, ప్రచార కార్యదర్శిగా సద్దనపు నరసింహా చారిను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, పరిమితికి మించి వైద్యం చేయకుండా జాగ్రత్త పడాలని, అత్యవసర కేసులు వచ్చినట్లయితే ప్రభుత్వ హాస్పిటల్ కి పంపించి వైద్యాధికారులకు సహకరించాలని సూచించారు. గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి గుర్తింపు ఇవ్వడానికి రాష్ట్ర కమిటీకి అనుసంధానంగా ఉంటూ గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మొగిలి, సోమిడి నరసింహారావు, బొల్లె మోహన్ రావు, రాజు, పాషా, మహేష్, రాజేష్, రాజు, అబ్దుల్లా, భాస్కర్, వెంకట్, ఓంకార్, రవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు...

# పేరూరు గోదావరి నదిని పర్యవేక్షించిన జూనియర్ ఇంజనీర్ రామ్ కుమార్



**వాజేడు సెప్టెంబర్ 10 నవభూమి:-** మండల కేంద్రంలో పేరూరు గోదావరి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో సి డబ్ల్యూ సి జూనియర్ ఇంజనీర్ రామ్ కుమార్ సిబ్బందితో మంగళవారం బోటు సాయంతో సందర్శించారు. 27,100 క్యూమిక్, 952294 క్యూసెక్కుల నీరు గోదావరిలో ప్రవహిస్తుందని మంగళవారం సాయంత్రం సుమారు 17.330 మీటర్లు ఉందని నెమ్మదిగా తగ్గ ముఖం పడుతుందని పేరూరు సిడబ్ల్యుసి అధికారులు తెలిపారు. సి డబ్ల్యూ సి జూనియర్ ఇంజనీర్ రామ్ కుమార్, డ్రైవర్ పూర్ణచంద్రరావు స్టాప్ రఘునాథం,రామ్,రమేష్,పాల్గొన్నారు.

# మెదక్ ఎంపీ 'రఘునందన్ రావు'చేతుల మీదుగా మొదటిసారి బీజేపీ పార్టీ సభ్యత్వం తీసుకున్న 'వడ్ల నందు'




**వికారాబాద్ సెప్టెంబర్ 10 నవభూమి జిల్లా ప్రతినిధి-** వికారాబాద్ నియోజకవర్గ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకునేలా ప్రణాళికతో పనిచేయాలని ఉద్యమకారులకు కచ్చితంగా గుర్తిపు బీజేపీ పార్టీ ఇస్తుందన్నారు. ఉద్యమంలో పనిచేసిన వారికి ఉన్నతమైన స్థానాన్ని కల్పించే మంచి వేదిక బిజెపి పార్టీ అని, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నారని కితాబు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు మాధవ రెడ్డి రాష్ట్ర నాయకులు శివరాజ్ సదానంద రెడ్డి జిల్లా నాయకులు నవీన్ కుమార్ జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు సాయి చరణ్ రెడ్డి మోమిన్ పేట బీజేవైఎం అధ్యక్షుడు ఆశీ రెడ్డి బీజేవైఎం పార్టీఏ సభ్యులు రఘునాథరెడ్డి వివిధ మండలాల బిజెపి అధ్యక్షుడు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# టీపీసీసీ అధ్యక్షుని కలిసిన బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్



**శంషాబాద్ నవభూమి ప్రతినిధి :** ఇటీవల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ను శాలువాలు పుష్పగుచ్చం అందజేసి హార్ధిక శుభాకాంక్షలు తెలిపినట్టు వివరించారు. పార్టీ కోసం ఎంతో కృషి చేసి, మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన మహేష్ కుమార్ గౌడ్ సౌమ్యుడిగా పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. మహేష్ కుమార్ గౌడ్ నియామకంతో పార్టీ మరింత బలపడనుందని వెల్లడించారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ్ పఢాయి



**(మందమర్రి సెప్టెంబర్ 10 నవభూమి)** పట్టణంలోని స్థానిక 1వ జోన్ అంగన్వాడీ కేంద్రం లో పోషణ భీ పడాయి భీ కార్యక్రమాన్ని అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రీ స్కూల్ పిల్లలకు చిత్ర పటాల ఆధారంగా కథను సులభంగా ఏ విధంగా చెప్తారో వివరించారు. అంగన్వాడీ కేంద్రం కేవలం పోషకాహారం ఇచ్చే కేంద్రాలు మాత్రమే కాదని ఇక్కడ పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలు కూడా సెలబస్ ఆధారంగా చెప్పడం జరుగుతుందని తల్లులకు అవగాహన కల్పించారు.ఈ అవగాహన ద్వారా పిల్లలో బాల్యం నుండే స్వీయ నియంత్రణ ,భాషాభివృద్ధి జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా 3నుండి 5 సంవత్సరాల పిల్లలని అంగన్వాడీకి పంపించాలని తల్లులని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సరిత, అంగన్వాడీ టీచర్ అమృత, తల్లులు పాల్గొన్నారు

# ప్రజా పద్దుల సంఘం చైర్మన్‌గా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నియామకం హర్షణీయం



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి రాష్ట్ర అసెంబ్లీ ప్రజా పద్దుల సంఘం చైర్మన్ గా నియమితులు కావడం నిజంగా హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, షాద్నగర్ నియోజకవర్గం మైనార్టీ నేత ఎండి. ఇబ్రహీం సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజా నేతగా ఎదుగుతున్న వీర్లపల్లి శంకర్ పార్టీ పట్టిష్టతకు ప్రభుత్వానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ ప్రజలు తరఫున తాను ఎమ్మెల్యేకు ప్రత్యేక హార్దిక శుభాకాంక్షలు తెలిపారు

# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

**గుండాల సెప్టెంబర్ 10 నవభూమి:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చిట్యాల ఐలమ్మ పోరాటం ఓ మైలురాయి అని ఐలమ్మ స్ఫూర్తితోనే ఉద్యమం ఉధృతమై తెలంగాణ విముక్తి అయిందని పలువురు అభిప్రాయపడ్డారు. మంగళవారం చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి సభ గుండాల సెంటర్లో గడ్డం లాలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర కార్యదర్శి గోపగాని శంకర్రావు, ఇల్లందుల నరసింహులు, నరసింహారావు, ఎస్కే ఆజాద్, బొమ్మెర రాంబాబు, తదితరులు పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ వెట్టి చాకిరి విముక్తి కోసం దేశు ముకులు దొరల ఆగడాలను వ్యతిరేకించి ఆంధ్ర మహాసభలో చేరి ఉత్పత్తి వర్గాలను ఒకటి చేసి దొర రామచంద్ర రెడ్డికి వ్యతిరేకంగా పోరాటం చేసి విజయం సాధించడమే కాకుండా ఇతర సంస్థనాలన్నీ ఇంటి చేయడంలో ఆమె పోరాటం ఓ మైలురాయని అన్నారు.

# అబ్లాపూర్ శ్రీ విఘ్నేశ్వర మండపం వద్ద భజన కార్యక్రమం





**పాపన్నపేట సెప్టెంబర్10 నవభూమి:** మండల పరిధిలోని అబ్లాపూర్ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ విఘ్నేశ్వర మండపం వద్ద భజన కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు. 4వ రోజు వినాయకుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం రాత్రి భజన కార్యక్రమాలను భక్తులు నిర్వహించారు. భజన మండలి సభ్యులు కుమ్మరి అశోక్, జన్ముల భూమయ్య, శేబీన యాదగిరి, శేగ్గారి యాదగిరి, పాడిన పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ భజన కార్యక్రమంలో వినాయక మండప నిర్వహకులు శేగ్గారి విఘ్నేశ్ గౌడ్, శేగ్గారి రిషిత్ గౌడ్, ప్రణయ్ గౌడ్, భార్గవ్ గౌడ్, భజన మండలి సభ్యులు అమ్మన్నగారి నాగరాజు గౌడ్, ముమ్మని శ్రీశైలం, ముమ్మని భూమయ్య, వడ్ల సంగమేష్, వడ్ల రమేష్, కుమ్మరి గురుచరణం, ముమ్మని పోచయ్య, జన్ముల కుమార్, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నైజాం సర్కార్‌ను గడగడలడించిన వీరనారి చాకలి ఐలమ్మ

## శివాయిపల్లి రజక సంఘం అధ్యక్షులు వెంకటేష్



**మెదక్ ప్రతినిధి నవభూమి-** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సామాజిక ఆధునిక పరిమాణానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి (చిట్యాల) ఐలమ్మ అని శివాయిపల్లి రజక సంఘం అధ్యక్షులు వెంకటేష్ అన్నారు.మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మెదక్ జిల్లా మెదక్ మండలం శివాయిపల్లి గ్రామంలో గ్రామ అధ్యక్షులు వెంకటేష్ ఆధ్వ ర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటా నికి పూలమాల వేసి నివాళు లుఅర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొంగు నడుముకు చుట్టి, కొడవలి చేపట్టి నైజాం సర్కార్‌తో పాటు విస్నూర్ దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అని అభివర్ణించారు. ఆనాడు నిరంకుశ రజాకార్లను దేష్ముఖ్ లకు వ్యతిరేఖంగా పోరాడిన న వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు.భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టిచాకిరీ విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో దొరలు, రజాకార్ల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీర వనిత ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం భాద్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 'నా ఖమ్మం కోసం-నేను' కు అపూర్వ స్పందన

**ఖమ్మం, నవభూమి బ్యూరో, సెప్టెంబర్10:** మున్నేరు వరద భాదితుల సహాయార్ధం జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు నా ఖమ్మం కోసం - నేను.. సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లా తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ కేతినేని హరీష్ తన కుమార్తె కేతినేని అపూర్వ పుట్టినరోజు సందర్భంగా కలెక్టరేట్ నందు 10,116 రూపాయల చెక్కును విరాళంగా అందజేశారు.

## సబ్ కలెక్టర్‌ను కలిసిన బిఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు



**కాటారం,సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ గా నూతనంగా విధుల్లో చేరిన సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ఐఏఎస్ ను కాటారం మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు రాజబాబు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించాడు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ లో ప్రజలకు ఎదురవుతున్న సమస్యల గురించి క్లుప్తంగా వివరించాడు. ఈ విషయమై సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారని బొడ్డు రాజబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఫెర్టిలైజర్ దుకాణాలను తనఖీ చేసిన వ్యవసాయ శాఖ అధికారులు







**కాటారం, సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** మహాదేవపూర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీపాల్ ఆద్వర్యంలో మంగళవారం రోజున కాటారం మండలం లోని పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి పలు ఫెర్టిలైజర్ దుకాణాలను తనకీ చేసారు. ఎరువులకు కు సంబంధించి స్టాక్ వివరాలు,అమ్మకాల వివరాలు, స్టాక్ రిజిస్టర్ వివరాలు క్షుణ్ణంగా పరిశీలించారు. షాప్ పత్రాలు,లైసెన్సులు పరిశీలించి తగు జాగ్రత్తలు,సూచనలు సలహాలు ఇచ్చారు. ఎలాంటి అక్రమాలకు పాల్పడిన చట్ట రీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. డివిజన్ లోని అన్ని డిసిఎంఎస్ లు,కెడిసిఎంఎస్ లు,పీఏసిఎస్ లు క్రమ విక్రయాలలో అవకతవకలు జరుగకుండా చూసుకునే బాధ్యత డీలర్లదే అని హెచ్చరించారు. ఒకవేళ అక్రమాలకు పాల్పడితే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకొనడునని తెలిపారు. ఈ తనకీల్లో కాటారం మండల వ్యవసాయ అధికారి పూర్ణిమ, విస్తరణ అధికారి రాజన్న లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మోమిన్ పేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవాబుపేట నరోత్తం రెడ్డి



**వికారాబాద్ సెప్టెంబర్ 10 నవభూమి జిల్లా ప్రతినిధి–** చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వికారాబాద్ మాజీ జెడ్పీటిసి పిల్లారం మైపాల్ రెడ్డి మోమిన్ పేట మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత నవాబ్ పేట నరోత్తం రెడ్డి లు మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గా అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని వారు కోరారు మోమిన్ పేట మండలంలో పెండింగ్లో ఉన్న సెంట్రల్ లైటింగ్ సిస్టం నందివాగు ప్రాజెక్టు ను పర్యటక కేంద్రంగా ఏర్పాటు చేయడం మండలంలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేయడం బంటి విషయాలు ముఖ్యమంత్రితో క్యాప్సించినట్లు తెలిసింది దీనికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు నరోత్తం రెడ్డి తెలిపారు

## గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

### యువ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం





**నర్సాపూర్ నవభూమి:** కొల్చారం మండల కేంద్రంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ యువ గణేష్ మండలి వద్ద మంగళవారం వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలి సభ్యులు సామూహికంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. రైతులకు అధికంగా పంటలు సమృద్ధిగా పండాలని రైతులు సంతోషంగా ఉండాలని ఆ గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ గణేష్ మండలి సభ్యులు చౌరీగారి వెంకట్, పిట్ల పాపయ్య, కొంపల్లి దుర్గాప్రసాద్, శేఖర్, కుమార్, నాగరాజు, ప్రశాంత్, అనిల్ కుమార్, ఇమ్రాన్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలిస్తున్న తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి ఎస్సై అరవింద్

**వికారాబాద్ సెప్టెంబర్ 10 నవభూమి జిల్లా ప్రతినిధి–** వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట మండలం నంది బాబు ప్రాజెక్ట్ వినాయక విగ్రహాలను నిమజ్జనం సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మోమిన్ పేట తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి ఎస్సై అరవింద్ పంచాయతీ అధికారులను సూచించారు మంగళవారం నంది వాగు ప్రాజెక్టు వద్ద నిమజ్జనం ఏర్పాటును వారు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనం జరిపేటప్పుడు లైటింగ్ లు ట్రైన్ల సాయం తీసుకొని ప్రశాంతంగా జరిపించాలని వారు సూచించారు పంచాయతీ అధికారులు రెవెన్యూ అధికారులు విద్యుత్ శాఖ అధికారులు అందుబాటులో ఉండి ఎలాంటి ఆ సౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని వాడు ఆదేశించారు నిమజ్జనం జరిగేటప్పుడు పోలీసులు సూచించిన మార్గాల్లోనే ఊరేగింపు నిర్వహించాలని ఉత్సాహకమేటి నిర్వాహకులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న ఉత్సాహ కమిటీ సభ్యులు సుభాష్ గౌడ్ లక్ష్మారెడ్డి కృష్ణారెడ్డి బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు





## మానవాళి సేవలో డాక్టర్ జమీల్ ఖాన్ తెలంగాణ, ఆంధ్ర ,రాయలసీమ ప్రాంతాల్లో కార్పొరేట్ పాఠశాల ఏర్పాటు




**మెదక్ ప్రతినిధి నవభూమి–** మానవాళికి సేవ చేయాలని దృక్పథంతో డాక్టర్ జమీల్ ఖాన్ తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో కార్పొరేట్ పాఠశాలను ఏర్పాటు చేసి అనేక సేవలు అందించారగా అభినందిస్తూ మైనార్టీ శ్రేణులు సన్మానించారు. డాక్టర్ జమీల్ ఖాన్ ప్రఖ్యాత హిందీ విద్యావేత్త గా గత 15 సంవత్సరాలుగా ఉపా ధ్యాయ వృత్తిలో ఉంటూ అనేక కార్యక్రమాలు చేపట్టారు. అంతేకాకుండా విద్య, నాయకత్వం నైపుణ్యంతో నేషనల్ ఉమెన్స్ రైట్ యాంటీ క్రైమ్ బ్యూరో లో చేరి అనేక పదవులు చేపట్టారు. అలాగే గతంలో హైదరాబాద్ చార్మినార్ జోన్ అధ్యక్షులుగా, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ప్రస్తుతం ముంబైలో తెలంగాణ రాష్ట్ర మేనేజింగ్ ప్రెసిడెంట్ గా నియమి తులయ్యారు. ఆయన ముఖ్య ఉద్దేశం తన ప్రయాణంలో మానవాళికి సేవ చేయాలని దృక్పథంతో ముందుకు సాగుతున్నట్టు పేర్కొన్నారు. ఇన్ని పదవులు చేపట్టిన వ్యక్తి మెదక్ జిల్లా వాసి కావడం తో జిల్లా మైనార్టీ శ్రేణులు అభినందిస్తు ,సన్మానిస్తు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన పంచాయతీరాజ్ ఎస్ ఈ జగదీశ్వర్



**మెదక్ ప్రతినిధి నవభూమి–** సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత తో పాటు వాటర్ క్యూరింగ్ తప్పనిసరి అని పంచాయతీ రాజ్ ఎస్ఈ జగదీశ్వర్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పంచాయతీరాజ్ కార్యాలయ ప్రాంగణంలో 10 లక్షల రూపాయల జెడ్పి నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పంచాయతీరాజ్ ఎస్ ఈ జగదీశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత పాటించాలని, వాటర్ క్యూరింగ్ చేయించాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఎస్ఈ వెంట ఈఈ నర్సింలు, డిప్యూటీ ఈఈలు పాండురంగారెడ్డి, వెంకటరామిరెడ్డి, పిఏ టు ఎస్ఈ పవన్, ఏఈలు సల్మాన్,విజయ్ తదితరు లున్నారు.

## రేపు సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 10:** భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 12న గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ నేడొక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలకు పరిహారం పెంపుదల చేయాలని, ఎకరాకు రూ. 50 వేల పరిహారాన్ని అందించాలని కేంద్ర ప్రభుత్వం వరదలు, భారీ వర్షాల నష్టాన్ని జాతీయ విపత్తుగా గుర్తించి ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేస్తూ ధర్నా జరుగుతుందన్నారు. తక్షణ సాయంగా కేంద్ర ప్రభుత్వం ఆరువేల కోట్ల సాయం అందించాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.